



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 17 మే 2025 పేజీలు 9


# రోడ్డు ఇలా ప్రయాణం ఎలా !

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- జనానికి తప్పని తిప్పలు
- కంకర పరిచారు డాంబరు మరిచారు
- తుమ్మలూర్ మహేశ్వరం రోడ్డు





మహేశ్వరం, మేజర్ న్యూస్ (మే 16): మహేశ్వరం మండలానికి తుమ్మలూర్ నుండి రావలంటే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు ప్రతి నిత్యం ఎంతో మంది వచ్చిపోతుంటారు. తుమ్మలూర్ ప్రభుత్వ పాఠశాల నుండి మహేశ్వరం వరకు దాదాపు రెండు కిలో మీటర్లకు పైగా తారు రోడ్డు తొలగించి కంకర పరచి ఇప్పుడు చేతులేత్తేయడంతో తమకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు వాహనదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పై కంకర పోసి వదిలేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులను ఎదురుకోవాల్సివస్తుంది. దాదాపుగా రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక్క అధికారికాని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిగతా 2లో

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి

# భూమి పూజ



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 16): కాంగ్రెస్ ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మహేశ్వరం ఇన్చార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు మండలం నేదునూరులో పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, నాయకులు లబ్ధిదారులతో లతో కలిసి భూమి పూజ నిర్వహించారు ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్లు. ఏ బాలయ్య, జి సంజీవరెడ్డి, ఎం నాగరాజు, వి మంజుల, ఏఎంసీ డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్. సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండురంగ రెడ్డి. గ్రామ అధ్యక్షులు. బొర్ర సురేష్, మాజీ సర్పంచ్ పెద్దింటి యాదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి శ్రీనివాస్,రైతు విభాగం అధ్యక్షులు. జి సురేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు బోయ భాస్కర్, జి మాధవరెడ్డి,ఏ సంజీవ, ఎండి సల్మాన్, ఏ జగన్,చంద్రారెడ్డి, యు సాయిలు, వి శ్రీరాములు, కరీం బేగ్, ఎన్ శ్రీరాములు, పాండు, బిక్షపతి, జంగయ్య, ఎర్ర నరసింహ, బాలకృష్ణ, మల్లయ్య,యాదయ్య,, ఎస్ రాజు, భాస్కర్, ఉంగూరి యాదయ్య, మహిళలు .పి యాదమ్మ, నీలమ్మ, సుశీల, వనజ,బాలమ్మ ,ఏ నీలమ్మ, బాలమణి, అండాలు, లబ్ధిదారులు దోమ పార్వతమ్మ, శేరిగె వెంకటమ్మ,, అంకగళ్ల కవిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్న... బిఆర్ఎస్ నాయకులు

తెలియని విషయాలపై బురద జల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదమని విమర్శించారు



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 16): సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యేను ప్రోటోకాల్ గురించి మీరు మాట్లాడుతున్నారా ఒక్కసారి వార్త పత్రికలు చదవండి దేపా భాస్కర్ రెడ్డి తెలియని విషయాలపై బురద జల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదమని విమర్శిస్తూ, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు. మిగతా 2లో

### రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి

# మద్దతు ధర పొందాలి

- మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే16) రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో దాన్యంను విక్రయించి మద్దతు ధర పొందాలి అని మార్కెట్ కమిటీ చైర్మన్ గీత సూచించారు. మిగతా 2లో

# రోడ్డు ఇలా ప్రయాణం ఎలా !

**మొదటిపేజీ తరువాయి...** శ్రీశైలం గేటు నుండి తుమ్మలూర్ మహేశ్వరం వరకు 5 కిలోమీటర్లకుపైగా 14 కోట్ల 20 లక్షల రూపాయాల నిధులు విడుదల చేశారు. శ్రీశైలం గేటు నుండి తుమ్మలూర్ వరకు బిటి రోడ్డు నిర్మించారు. తుమ్మలూర్ నుండి మహేశ్వరం వరకు మూడు కిలో మీటర్ల వరకు కంకర పరిచి దాదాపు నెలలు గడుస్తున్న రోడ్డును మారిచిపాయారు. ఈ మార్గం గుండా కందుకూర్, కడ్తాల్, అమన్‌గల్ ,తలకొండ పల్లి మండలల నుండి ప్రజలు పలు రకాల వాహనలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కంకర పరిచిన రోడ్డు పై ద్విచక్ర వాహనదారులు వెళ్ళాలంటే అక్కడ వెలువడుతున్న దుమ్ము దూళి లేచి అనారోగ్య బారిన పడుతున్నామని , కంకర పోయడంతో ఇబ్బందిగా మారడంతో పాటు, వాహనాలు పట్టుతప్పి క్రింద పడిపోతూ గాయాల పాలవుతున్నారు. ఈ మార్గం గుండా వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఈ విషయం పై సంబందిత అధికారులు కాంట్రాక్టర్ వెంటనే స్పందించి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

### ★ రోడ్డు పనులను వే ంటనే పూర్తి చేయాలి : కటికల యాదగిరి



తుమ్మలూర్ నుండి మహేశ్వరం పోవడానికి చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తుందని, రోడ్డు పనులను వేంటనే పూర్తి చేయాలని కోరారు. కంకర రోడ్డు పై ప్రయాణం చేయాలంటే నరకయాతన తప్పడంలేదని తెలిపారు. ద్విచక్ర వాహనం పై వెళ్తుంటే దూమ్ము ధూళితో ఈ రోడ్డు పై వెళ్ళలేకపోతున్నామని అన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

**మొదటిపేజీ తరువాయి...** ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి మార్కెట్ కార్యాలయం, పిఏసీఎస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. అకాల వర్షాలతోతడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. సన్నాలకు అదనంగా 500 రూపాయలు బోనస్ వస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ కు ధాన్యం తీసుకువచ్చి రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని అధికారులకు సూచించారు. అనంతరం మార్కెట్ యార్డులో రైతుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బిఖ్య నాయక్, గిరిజన సంగం రాష్ట్ర నాయకుడు హనుమ నాయక్ ,కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చ నాయక్, ఆమనగల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, మల్లేష్, మార్కెట్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, సిబ్బంది కిచ్య నాయక్ వినోద్, మల్లేష్, రాములు, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ , రైతులు తదితరులుపాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్న... బిఆర్ఎస్ నాయకులు

**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. రామ్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అనేక నిధులను సమకూర్చి అభివృద్ధి సాధించిన ఘనత గలవారని పేర్కొన్నారు. దేపా భాస్కర్ రెడ్డి తెలియని విషయాలపై బురద జల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదమని బి ఆర్ ఎస్ నాయకులందరు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడే ముందు, కాంగ్రెస్ పార్టీ తమ నాయకులను గెలిపించగల సామర్థ్యం ఉందా...! అన్నదానిపై ప్రజల మద్దతు తేల్చాలని సవాల్ విసిరారు..? ప్రోటోకాల్ గురించి మీరు మాట్లాడుతున్నారా.. ఒకసారి వార్తాపత్రికలు చదవండి వీడియోలు చూడండి ఆరోజు ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో ప్రోటోకాల్ హోదాలో ఎవరెవరు ఉన్నారని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందినీ హెచ్చరించారు. అలానే కేఎల్ఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏ హోదాతో పంపిణీ చేస్తున్నారో ప్రస్తావించాలన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒక్కటీ అమలు కాలేదని, రైతులకు ఇచ్చిన హామీలన్నీ అడియాసలుగానే మిగిలిపోయాయని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేదల అభివృద్ధికి అంకితభావంతో పని చేశారు. కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు ప్రజలు అసలు విలువ ఇవ్వడంలేదని, రానున్న ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, భీమిడీ జంగారెడ్డి, దీపాల్లాల్ చౌహన్, సాజిత్, రామ్ నరసింహ గౌడ్, సామ సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బోర్ర మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో ప్రీమియా విద్యార్థుల కీర్తి కిరీటం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేంద్ర విద్యా మండలి ( సీబీఎస్ఈ ) నిర్వహించిన 10వ మరియు 12వ తరగతుల వార్షిక పరీక్షల్లో ప్రీమియా అకాడమీ నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి విద్యారంగంలో మరొక మైలురాయిని చేరుకుంది. పాఠశాల విద్యా విధానం, అధ్యాపక బృందం యొక్క అంకితభావం, విద్యార్థుల పట్టుదల ఈ విజయానికి దోహదపడినవని ప్రిన్సిపల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో గరిష్ఠంగా తొంభై ఏడున్నర శాతం మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 26 మంది విశిష్ట శ్రేణిలో, ఏడుగురు తొంభై శాతం పైగా మార్కులతో రాణించారు. అంశాల వారీగా ఉత్తీర్ణత శాతం ఇలా ఉంది: తెలుగు %-% తొంభై ఆరు శాతం, ఆంగ్లం %-% తొంభై ఆరు శాతం, హిందీ %-% తొంభై ఎనిమిది శాతం, గణితం %-% తొంభై తొమ్మిది శాతం, విజ్ఞానశాస్త్రం %-% తొంభై నాలుగు శాతం, సాంఘిక శాస్త్రం %-% తొంభై ఏడూ శాతం, కృత్రిమ మేధస్సు %-% తొంభై తొమ్మిది శాతం. అలాగే 12వ తరగతి విద్యార్థులు సైతం నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాఠశాల ప్రతిష్ఠను పెంచారు. ముఖ్యంగా వ్యాపార అధ్యయనాలు, శారీరక విద్య, మాస్ మీడియా, మనస్తత్వ శాస్త్రం, వ్యవస్థాపకత వంటి రంగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విషయాల వారీగా శాతం ఇలా ఉంది: అకౌంటెన్సీ %-% తొంభై శాతం, అర్థశాస్త్రం %-% తొంభై శాతం, వ్యాపార అధ్యయనాలు %-% తొంభై రెండు శాతం, శారీరక విద్య %-% తొంభై మూడు శాతం, భౌతిక శాస్త్రం, ఆంగ్ల కోర్ %-% తొంభై నాలుగు శాతం, గణితం %-% తొంభై ఆరు శాతం, మాస్ మీడియా, మనస్తత్వ శాస్త్రం %-% తొంభై ఏడూ శాతం, వ్యవస్థాపకత %-% తొంభై ఎనిమిది శాతం. ఈ సందర్భంగా ప్రీమియా అకాడమీ వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సింధూరి రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల మద్దతు, అధ్యాపకుల అంకితభావం ఈ విజయానికి మూలాధారాలు. ఇది కేవలం మార్కుల విజయం మాత్రమే కాదు, మా విద్యా విధానానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ తృప్తి రావు మాట్లాడుతూ, "మా విద్యార్థుల ప్రతిభ పట్ల మేము గర్విస్తున్నాము. ప్రీమియాలో విద్యార్థులు ఉపకార వేతన పరీక్షల ద్వారా మరింత అవకాశాలను పొందవచ్చు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పామేన భీమ్ భారత్



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 16 ) : షాబాద్ మండల కేంద్రంలోని మాచన్ పల్లి గ్రామంలో కోళ్ల యాదయ్య నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నూరు ఎ%శీ%మ్మెల్యే మాజీ పెద్దపల్లి ఎం పి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, సాధనంగా ఆహ్వానిస్తూ శాలువా తో ఘనంగా సత్కరించి వీరితో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి , చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రసాద్ , శంకర్ పల్లీ మండల యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి, శరత్ రెడ్డి ,రమేష్ , సత్తయ్య ,ప్రవీణ్ గౌడ్ ,సుమన్ అంజయ్య తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి : డాక్టర్ మంజుల




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే16) ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్య అధికారిని మంజులా దేవి సూచించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవంను పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల నివారణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రజలకు సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొని జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆమె చెప్పారు. కార్యక్రమంలో. వైద్యులు రచన సింగ్, నాగేశ్వరి, సూపర్వైజర్ లు జి. విజయ్ కుమార్, ఏసు మని, హెప్సిబా , దేవేందర్, నర్సింగ్ సిబ్బంది ఇందిర,సీత, మాధవి ,శ్రీను ,ఆశ కార్యకర్తలు మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 16):17వ తేదీ శనివారం వేసవి యాక్షన్ ప్లాన్ లో భాగంగా మైంటైనెన్స్ వర్క్ నిర్వహిస్తున్న నేపథ్యంలో లెనిన్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఏ ఈ రవికుమార్ ఆపరేషన్ ఒక ప్రకటనలో తెలిపారు. కె.వి 11జనప్రియ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, అయోధ్య నగర్ ( పాత కొత్త ), జనప్రియ మహానగర్ ఆల్ బ్లాక్స్ లో విద్యుత్తు ఉండదని బడంగ్ పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు హుడా కాలనీ, లెనిన్ నగర్ డబుల్ బెడ్రూమ్స్, రైతు బజార్, గండ రెడ్డి కాలనీ, భీష్మ నగర్, సాయి నగర్ గోకుల్ నివాస్ లలో విద్యుత్ సరఫరా ఉండదని 11 కేవీ సీ ఎం ఆర్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి రామిడి హిల్స్, విశాఖ నగర్, సి.ఎం.ఆర్ కాలనీ, సి వై ఆర్ కాలనీ, ఎస్ ఎస్ రెడ్డి కాలనీ, వైయస్సార్ నగర్,రాజీవ్ గృహకల్ప,శ్రీ మారుతీ నగర్, విశాఖ విహార్, సప్తగిరి కాలనీ, చంద్ర విహార్ కాలనీ, మారుతీ నగర్, ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదని 11 కేవీ ప్రశాంతి హిల్స్ పరిధిలో సౌభాగ్య లక్ష్మి నగర్, షిరిడి నగర్, శేషాద్రి నగర్,కాకతీయ కాలనీ రెడ్డి కాలనీ, సాయి బాలాజీ టౌన్షిప్, సీతా హోమ్స్ ఫేస్ 3 నారాయణ ఎంక్లేవ్ లలో విద్యుత్ సరఫరా ఉండదని 11 కెవి తిరుమల నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రభావం చెందే కాలనీలు తిరుమల నగర్ వీనాయక హిల్స్ ఫేస్ 1, 2,3,శ్వేతా నివాస్ లలో, విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఏ ఈ లు కోరారు.

## జిల్లాలో ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల

# వరి ధాన్యం సేకరించాం....

### ◆జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 16):**
జిల్లాలో ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు, కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వికారాబాద్ జిల్లాలో వరి ధాన్య సేకరణపై మంత్రి ఆరా తీయగా.... జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టామని, ఇప్పటికీ 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వివరించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేశామని మంత్రికి తెలిపారు.వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు నిర్దిష్టమైన సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## కల్తీ విత్తనాల కట్టడికి ప్రత్యేక నిఘా

◆పరిగి డీఎస్పీ శ్రీనివాస్

◆వ్యవసాయ అధికారులు, పోలీసుల దాడుల్లో పట్టుబడిన కల్తీ పత్తి విత్తనాలు




విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 16):**
కల్తీ విత్తనాల కట్టడికి ప్రత్యేక నిఘా ఉంచినట్లు పరిగి డీఎస్పి శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ మండలంలోని అంగడి రాయచూర్ గ్రామంలో శుక్రవారం పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జీవి. సత్యనారాయణతో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొడంగల్ మండలంలోని అంగడి రైచూర్ గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు...మండల వ్యవసాయ అధికారిణి తులసి, ఎస్సై జీవి.సత్య నారాయణ పోలీసు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన మల్లారి పెద్ద మల్లప్ప ఇంట్లో 20 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు లభించాయని తెలిపారు. మల్లారి పెద్దమల్లప్పను విచారించగా కర్ణాటక రాష్ట్రంలోని ముధేల్ కు చెందిన ఎర్రప్పనేని కొండప్ప నాయుడు, నారాయణపేట జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన మంగలి వెంకటయ్య ఇద్దరు కలిసి తన ఇంట్లో విత్తనాలను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. నకిలీ విత్తనాలు ఎక్కడెక్కడ అమ్మకాలు జరుగుతున్నాయని కోణంలో విచారణ చేపడుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. రైతులు దళారులను నమ్మి నకిలీ విత్తనాల కొనుగోలుతో మోసపోవద్దని డీఎస్పీ సూచించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండడంతోనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు అన్నారు. పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాల విలువ దాదాపు రూ.40 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంఘటనలో కల్తీ విత్తనాలను స్వాధీనం చేసుకుని ఎర్రప్పనేని కొండప్ప నాయుడు, మంగలి వెంకటయ్యలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రాజు రాథోడ్, ఐసాక్ హెరాల్డ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.




పట్టుబడిన కల్తీ పత్తి విత్తనాలను చూయిస్తున్న డీఎస్పీ, పోలీసులు

## విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలంటే ఉపాధ్యాయులు టెక్నాలజీపై పట్టు సాధించాలి



### మేడ్చల్ కలెక్టర్ గౌతం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,16):**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ఉపాధ్యాయులు టెక్నాలజీపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. టెక్నాలజీ ఆధారిత బోధనానికై వేసవి సెలవుల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణా శిబిరానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "విద్యారంగంలో వేగంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను అప్‌డేట్ చేసుకోవాలి. తరగతిలో ప్రతి విద్యార్థి గ్రహించే శైలి భిన్నంగా ఉంటుంది. వారికి తగిన రీతిలో బోధించగలగడమే ఉపాధ్యాయుల గొప్పతనం" అన్నారు."అందుబాటులో ఉన్న టెక్నాలజీని నేర్చుకుని వినియోగించుకోవాలి. జిపిటి యాప్ వంటి ఆధునిక వనరుల ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలి. ప్యానెల్ వాడకం, కంటెంట్‌ను స్పష్టంగా వివరించడం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలి. టెక్నాలజీ విషయంలో పిల్లలు ముందున్నారు. వారిని ఉత్తమ దిశలో నడిపించడం మన బాధ్యత" అని స్పష్టం చేశారు.విద్యార్థుల్లో చదవడం, వ్రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులపై తమ అభిప్రాయాలను ఫీడ్‌బ్యాక్ రూపంలో తప్పనిసరిగా అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయులతో ముఖాముఖి జరిపి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్, జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయ కుమారి, ఉప్పల్ తహసీల్దార్ వాణి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శిక్షణలో ఉన్న ఉపాధ్యాయులతో డిఈఓ తో కలసి, కలెక్టర్ ముఖాముఖి..

# ఇళ్లు లేని నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం



కందుకూరు, మేజర్ న్యూస్ న్యూస్ (మే 16): నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్తోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు మహేశ్వరం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో శుక్రవారం మండలంలోని లేమూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ మూల హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూల ఇంద్రారెడ్డి, మంచాల భాస్కర్, గులివి దేవేందర్, ఎండి రహీం హౌసింగ్ డి ఈ ఆర్ నాయక్, హౌసింగ్ ఏ ఈ సి హెచ్. వెంకటేశ్వర రావు పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

సీఎం రేవంత్ రెడ్డికి, కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ... ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడ్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఇట్టి పథకం వర్తింపజేయాలని, ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ఇండ్లు ఇస్తానుమని, దశల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు గంగరి పద్మరాణి, చింతకింది ఎండి. సోహైల్ , గంగరి దర్శన్, కాల్వ అండాలు, పండల సాయిబాబా, నాయకులు వంగ పవన్ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి,చిన్నగాళ్ల కృష్ణా,గంగెరి దర్శన్,మంచాల లక్ష్మయ్య,మంచాల రాములు, సీహెచ్. రాజ భూషణం గంగరి గణేష్, మంచాల స్వామి, యాచారం జంగయ్య, గంగెరి ఈశ్వరయ్య, మంచాల జగన్, కత్తుల సురేష్, కాశంశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి తేవాలి

- మండల కేంద్రంలో సెల్ టవర్ ఉన్నా సిగ్నల్స్ రాక ఇబ్బంది పడుతున్న వినియోగదారులు
- సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించాలి : మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్

మాడ్గుల, మేజర్న్యూస్ (మే 16): మాడ్గుల మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఉన్నా సిగ్నల్స్ రాక మండల వ్యాప్తంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మాడ్గుల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్ అన్నారు. వివిధ ప్రైవేట్ కంపెనీలు తమ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సెల్ టవర్ అందుబాటులో ఉన్నా సిగ్నల్స్ రాకపోవడం విడ్డూరంగా వుందని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం కాట్ల యాదయ్యగౌడ్ మేజర్న్యూస్తో మాట్లాడుతూ సెల్ఫోన్ వాడకందారుల సంఖ్య పెరిగి రోజుకో ప్రైవేట్ కంపెనీ సెల్ టవర్ పుట్టుకొస్తున్నప్పటికి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో లేకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి స్థానికంగా కార్యాలయం ఉండేదని, బిఎస్ఎన్ఎల్ అధికారుల ఉదాసీనత మూలంగా ఆ కార్యాయలం సైతం ఎత్తివేసి బిఎస్ఎన్ఎల్ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కోల్పోతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి మాడ్గుల మండల కేంద్రంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ను పునరుద్ధరించి దాని సేవలను అందుబాటులోకి తెచ్చేలా సత్వర చర్యలు చేపట్టాలని కాట్ల యాదయ్యగౌడ్ కోరారు.



# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతులకు అధిక దిగుబడులు

★నర్సప్పగూడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుకుమార్





నందిగామ, మేజర్న్యూస్ (మే 16): పంటల సాగులో రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంభించి అధిక దిగుబడులు పొందాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ సుకుమార్ అన్నారు. వానాకాలం పంటల సాగు ఆరంభ దశకు చేరుతున్న ప్రస్తుత తరుణంలో విత్తనాల ఎంపిక భూసార పరీక్షలు, ఎరువులు, పురుగుమందుల వినియోగం వరకు రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించి లబ్ధిపొందాలని ఆయన కోరారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయశాఖ అధికారి పి. రామశివరావు ఆధ్వర్యంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ సుకుమార్, టీచింగ్ అసోసియేట్ స్నేహలతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంటల సాగులో రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు, ఎరువులు, పురుగుమందుల వినియోగం తదితరాలపై శాస్త్రవేత్త సుకుమార్ రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మండల వ్యవసాయాశాఖ అధికారి రామశివరావు మాట్లాడుతూ వానాకాలం పంటల సాగుకు సమయం అసన్నమవుతున్న తరుణంలో రైతులు నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. రైతులంతా వ్యవసాయశాఖ ద్వారా అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వ్యవసాయ విస్తరణాధికారి రవి, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య



చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 16) ః ప్రేమ వ్యవహారంలో మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... నారాయణపేట జిల్లా దామరిగిద్ద మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రవి(22) బ్రతుకుదెరువు కోసం నార్సింగ్ పరిధిలో ఆటో డ్రైవర్గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల కంచెలో చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడు. ప్రేమ వ్యవహారంలో మనస్థాపం చెంది ఉరివేసుకుని చనిపోయాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అందాల భామలు..!

## డ్రెస్లతో మెరిసే..!!



వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 16):ప్రపంచ అందాల పోటీల్లో భాగంగా గురువారం భూదాన్ పోచంపల్లి లో ముద్దుగుమ్మలకు డ్రెస్సులు రూపొందించిన వారు ఎవరో కాదు వికారాబాద్ కు చెందిన మఠం వైద్య నాథ్- మనోరమ (సీనియర్ జర్నలిస్టు) కూతురు ఎం. స్వాతి. ఆమె గత 6 ఏళ్ల క్రితం హైదరాబాద్ లో మైరీ తి, తరం డిజైనర్ ఏర్పాటు చేసి విదేశీ వనితలకు, నటీమణులకు, ఉన్నత స్థాయి లో ఉన్న వారికి వారు సూచించిన విధంగా డ్రెస్ లను అందజేస్తున్నారు. ఈ క్రమంలో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న 40 మంది ముద్దు గుమ్మలకు వారు కోరిన విధంగా డ్రెస్ లను రూపొందించారు. ప్రత్యేకంగా పోచంపల్లి, నారాయణపేట చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాన్ని వాడి దుస్తులు తయారు చేయడం వీరు ప్రత్యేకత. గురువారం జరిగిన కార్యక్రమంలో అందాల భామలు ఈ డ్రెస్ లు ధరించి అలరించారు. డ్రెస్ లు రూపొందించటం లో నెల రోజులు కష్టపడ్డారు. స్వాతి తో పాటు తరం. మైరీతి మరో వ్యవస్థాపకులు మితుల్ నిర్వాహకులు ఎం మహేంద్ర, ఎం మానస, వారి డిజైనర్స్ మౌనిక , రమ్య ఇతర సిబ్బంధి ఎంతో కష్టపడ్డారు. పోటీల్లో పాల్గొన్న భామలు వేసుకున్న డ్రెస్ లు వీక్షకుల కు ఎంతో ఆకట్టుకున్నాయి. వారు తరం, మైరీతి యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు.



# ఘనంగా చేవెళ్ల ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

–పుట్టినరోజు వేడుకలకు హాజరై ప్రభుత్వ చీఫ్ విప్



చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 16) ః చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్లో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీచైర్పర్సన్ అనితాహరినాథ్రెడ్డి, ఆయా శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 211మంది రక్తదానం చేసి ఎమ్మెల్యేపై అభిమానం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# తిరంగా యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

–చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి

చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 16) ః తిరంగా యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఊచకోతా కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసాలు తెలుపుతుందన్నారు. త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా ఐక్యత చాటడానికి పార్టీలకతీతంగా ప్రతి భారతీయుడు నేడు సాయంత్రం 5గంటలకు హైదరాబాద్లోని ట్యాంకుబండ్ వద్ద జరిగే తిరంగా యాత్రలో పాల్గొనాలని కోరారు.

# గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ

## ◆6 హుండీలలో నగదు అపహరణ



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 16):**
పట్టణంలోని గట్టు మైసమ్మ దేవాలయంలో దొంగలు చొరబడి 6 హుండీలను ధ్వంసం చేసి నగదును అపహరించిన సంఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, ఘట్ కేసర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఘట్ కేసర్ పట్టణంలోని గట్టు మైసమ్మ తల్లి దేవాలయంలో గురువారం రాత్రి పూజలు ముగిసిన అనంతరం తాళాలు వేసి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం ఆలయాన్ని శుభ్రం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఆలయం, స్టోర్ రూం తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గమనించిన వ్యక్తి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి భాగ్యలక్ష్మి కి సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం అందించి ఆలయానికి చేరుకుని పరిశీలించారు. ఆలయంలోకి గుర్తు తెలియని దొంగలు వచ్చి తాళాలు పగలగొట్టి అందులోని 6 హుండీలను ధ్వంసం చేశారు. రెండు నెలలుగా లెక్కించని హుండీలలో 40 వేలకు పైగా నగదు ఉంటుందని ఆమె తెలిపారు. గురువారం రాత్రి వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలదంతో దొంగతనానికి పాల్పడినట్లు చెప్పారు. గట్టు మైసమ్మ అమ్మవారి ఆలయం తో పాటు గ్రామ దేవత ఆలయంలోని 2 హుండీలను ధ్వంసం చేసి అందులోని నగదు తీసుకొని ముళ్ల పొదలలో పడేశారు. స్టోర్ రూమ్ లో భద్రపరిచిన మరో 4 హుండీలను అక్కడే ధ్వంసం చేసి నగదు కాజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయటం లేదని పోలీసులు తెలిపారు. ఈఓ భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు అడిషనల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## మేడ్చల్ జిల్లాలో 4,731మెట్రిక్

# టన్నుల ధాన్యం సేకరణ

### ◆ధాన్యం సేకరణ కేంద్రాలను తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్ శాఖ మేనేజర్ సుగుణ బాయి

### ◆మేడ్చల్ నుంచి 415 టన్నుల ధాన్యం సేకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 16):**
మేడ్చల్ జిల్లాలో రబీ వరి ధాన్యం సేకరణ ఊపందుకుంది. జిల్లాలో ఇప్పటి వరకు 875 మంది రైతుల నుండి 4731.240 టన్నుల ధాన్యం సేకరించారు. ఇందులో, 701 మంది రైతుల నుంచి 3,968.080 టన్నుల దొడ్డ రకం ధాన్యం, అలాగే 174 మంది రైతుల నుండి 763.160 టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసింది. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500లు బోనస్ గా చెల్లించనున్నది.రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలోనే నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయనున్నట్టు సివిల్ సప్లయ్ శాఖ ప్రకటించింది. సివిల్ సప్లయ్ శాఖ మేనేజర్ సుగుణ బాయి విస్తృత తనిఖీలు ధాన్యం సేకరణ కార్యక్రమం లో భాగంగా, మేడ్చల్ జిల్లా సివిల్ సప్లయ్ శాఖ మేనేజర్ సుగుణ బాయి విస్తృతంగా కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ సమస్యలను పరిష్కరించి, ధాన్యం సేకరణ ను వేగవంతం చేస్తున్నారు.రైతులు తేమ, తాలు, మట్టి పెడ్డలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచనలు, సలహాలు చేస్తోంది. ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయా మండల ఏ.ఈ.వో లకు ఆదేశాలు ఇచ్చింది. అదేవిధంగా ధాన్యం హార్వేస్టింగ్ సమయంలో ఆర్.ఎం.పి విలువ యంత్రంలో 18 నుండి 20 మధ్యలో వుండేట్లుగా చూసుకోవాలని హార్వేస్టింగ్ మిషన్ యజమానులకు సూచిస్తోంది.



రైతులకు,ధాన్యం సేకరణ అధికారులకు సూచనలు చేస్తున్న సివిల్ సప్లై మేనేజర్

***కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు :***
ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా సహకార శాఖ అధికారిణి ఆదేశించారు. అలాగే, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్ లను ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారికి సూచించారు.

***వర్షంపై ముందస్తు సమాచారం :***
రాష్ట్ర వ్యాప్తంగా, అలాగే జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల సమాచారాన్ని రైతులకు ముందస్తుగా తెలియజేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలను మేనేజర్ ఆదేశించారు. తద్వారా రైతులను వర్షాలపై అప్రమత్తం చేయాలని కోరారు.

మేడ్చల్ నుంచి 415 మెట్రిక్ టన్నుల సేకరణ :
మేడ్చల్ కొనుగోలు కేంద్రం నుంచి ఇప్పటి వరకు 65 మంది రైతుల నుండి 415.560 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ధాన్యం శుభ్ర పరచి, ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని జిల్లా సివిల్ సప్లయ్ శాఖ మేనేజర్ సుగుణ బాయి ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

## ప్రేమ పేరుతో మైనర్ బాలికను ట్రాప్ చేసిన యువకుడు

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 16):**
ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికను ఇన్ స్టా గ్రామ్ లో పరిచయాన్ని పెంచుకొని వంచించి వేధింపులకు పాల్పడుతున్న యువకుడిపై కేసు నమోదు అయిన సంఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు.. పోలీసు స్టేషన్ పరిధి అవుషాపూర్ కు చెందిన గుర్రం అవినాష్ రెడ్డికి అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికతో ఇన్ స్టా గ్రామ్ లో పరిచయం అయింది. పరిచయం ప్రేమగా మారింది. దీంతో తనతో చనువుగా ఉన్న ఫోటోలు తీసి కొద్ది రోజులకే బ్లాక్ మెయిల్ కి దిగాడు. మైనర్ బాలికతో పాటు ఆమె చెల్లెలు కూడ నాదగ్గరకు పంపాలని డిమాండ్ చేశాడు. లేకుంటే నాతో ఉన్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించాడు. లేదంటే మీ ఇంట్లో ఉన్న నగలు, నగదు తీసుకురావాలని బెదిరించాడు. చేసేదిలేక ఇంట్లో 6 తులాల బంగారు ఆభరణాలను అతనికి అప్పగించింది. విషయం ఇంట్లో తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా తీసుకున్న నగలను తిరిగి ఇచ్చాడు. మళ్లి చెల్లెలు ప్రస్తావన తీసుకువచ్చి బెదిరింపులకు దిగుతుండటంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఆమె స్నేహితులకు చెప్పటంతో వారు ఆమే తండ్రికి చెప్పారు. విషయం తెలుసుకున్న తండ్రి బాలికతో కలిసి మరల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు

## నేడు ప్రతాప్ సింగారం, సింగాపూర్, నారపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

### ◆ ఏఈ వి. ప్రదీప్ కుమార్

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 16)**
విద్యుత్ నిర్వాహణ మరమ్మత్తు పనులతో పలు ప్రాంతాలలో ఏర్పడు విద్యుత్ అంతరాయానికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని నారపల్లి ఏఈ వి. ప్రదీప్ కుమార్ కోరారు. ప్రతాప్ సింగారం సబ్‌స్టేషన్ ఏజిఎల్ పరిధిలో రేణుక ఎల్లమ్మ, మక్త గ్రామం, సాయి శ్రీ గార్డెన్, విఠలేశ్వర కాలనీ, కొర్రెముల గ్రామం, వెంకటాపూర్ గ్రామం, తెనుగూడెం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, నారపల్లి సబ్‌స్టేషన్ పర్వతాపూర్ ఫీడర్ పరిధిలోని సప్తగిరి కాలనీ, సత్తిరెడ్డి ఏజిఎల్ బావి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, సేజ్ స్కూల్ ప్రాంతం, బాపూజీ నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, ధరణి కాలనీ, సుదర్శన్ నగర్ కాలనీలలో ఉదయం 10 గంటల నుండి 10:30 నిమిషాల వరకు, సింగాపూర్ సబ్ స్టేషన్ ఐటి పార్క్ ఫీడర్ పరిధిలోని ఇన్ఫోసిస్ హాస్టల్స్, సెరినియా హిల్స్, శివాలయం ప్రాంతం, పోచారం గ్రామం, అన్నానగర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాగారం, ఎవి కన్‌స్ట్రక్షన్ అగేప ఆనాధాశ్రమం ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఆర్‌జికె ఫీడర్ పరిధిలోని ఆర్‌జికె బ్లాక్స్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమ్రాల్డ్ హైట్స్, సూర్య నగర్ ప్రాంతాలలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు, అన్నోజిగూడ ఫీడర్ పరిధిలోని అన్నోజిగూడ, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపురి కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరా నగర్ పాత గ్రామం ప్రాంతాలలో సాయంత్రం 4 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దీనికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఏఈ ప్రదీప్ కుమార్ కోరారు.

## ఉత్తమ అవార్డును అందుకున్న సాల్వీడ్ తెలుగు ఉపాధ్యాయుడు..

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 16)**



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ప్రసాద్

కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు చిగురాల్ పల్లి ప్రసాద్ జిల్లా స్థాయి అనంతసాహితీ సాంస్కృతిక వేదిక రెండవ వార్షికోత్సవం సందర్భంగా కీ.శే శ్రీరాములు స్మారక వచన కవిత్వంలో బువ్వకుండ వచన కవిత్వానికి మొదటి బహుమతికి ఎంపిక కాగా శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో మొదటి బహుమతి కింద రూ.5016ల నగదు, మెమోంటోను అనంతసాహితీ సాంస్కృతిక వేదిక సభ్యుల చేతుల మీదుగా ప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... తనకు ఇలాంటి అవార్డు రావడం ఆనందంగా ఉందని ఆయన సంతోశం వ్యక్తం చేశారు.

## నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

**మేడిపల్లి మేజర్ న్యూస్ మే 16**
పీర్జాదిగూడ నగర పరిధిలోని 11కేవి ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల మరమత్తుల కారణంగా 33/11 కేవి చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు శివశక్తి నగర్,సాయి రెసిడెన్సీ, వెంకటాద్రి నగర్.ఆదర్శ్ నగర్, రంగ రంగయ్య నగర్. ఆర్టీసీ కానీ ఫీడర్ పలు కాలనీల్లో కరెంట్ నిలిపి వేయబడుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.11కెవి పెద్దమ్మగుడి ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా 33/11 కేవి చెంగిచెర్ల సప్తే స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.00 నుంచి 5.00 గంటల వరకు జైశ్రీరాం కాలనీ,కనకదుర్గ నగర్,అణుశక్తి నగర్,సిరిపురం కాలనీ, గాంధి నగర్, పెద్దమ్మగుడి ఏరియాల్లో కరెంట్ నిలిపివేయబడుతుంది.11కేవి చెన్నా రెడ్డి తోట ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులమరమత్తుల కారణంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.3. నుండి సాయంత్రం 4.00 వరకు రాఘవేంద్ర నగర్, మల్లికార్జున నగర్ ఆరోరా పీజీ కాలేజ్ ఏరియాలో కరెంటు నిలిపివేయబడుతుంది. వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాద్ సగ్గ ఓ ప్రకటనలో తెలిపారు.

# సబితమ్మ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు

▶▶ మీ కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారు ▶▶ ప్రోటోకాల్ విషయంలో అసత్య ఆరోపణలు మానుకోవాలి : షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 16):మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ, మీ రేవంత్ రెడ్డి పాలనతో విసుగు చెందారని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...జల్ పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి స్పష్టమైన నిదర్శనం అని అన్నారు. ఈ విమర్శలు జల్ పల్లి పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క సవతి తల్లి వైఖరిని, వారి రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నాన్ని తెలియజేస్తున్నాయనీ తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ విద్యా శాఖ మంత్రి, సబితా ఇంద్రారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీలో 200 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ లు నిర్మించి మున్సిపాలిటీ లోని ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్లు ఇచ్చి మంచినీటికి శాశ్వత పరిష్కారం చేపట్టారన్నారు. ప్రతి వార్డులో బస్తీ దవాఖానలు, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్ట్రీట్ లైటింగ్, పార్కుల నిర్మాణం చేపట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జల్ పల్లిని సుందరంగా మార్చారని తెలిపారు. కొత్త పేట నబీల్ కాలానిలో రూ 15కోట్లతో బాక్స్ డ్రైన్ నాలా పూర్తిచేయడంతో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అంతేకాక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టి, స్థానికులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ పనులన్నీ జల్ పల్లి ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయి.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, వారు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. బిఆర్ఎస్ ప్రారంభించిన అభివృద్ధిని కొనసాగించకుండా, నిధుల కేటాయింపులో ఆలస్యం చేస్తున్నారు. 30 పడకల ఆసుపత్రి వంటి ముఖ్యమైన పనులు నిలిచిపోయి, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల పహాడి షరీఫ్‌లోని ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో, ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీ ఏమైందని నిలదీయడంతో, వారి వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రోటోకాల్ పాటించలేదని సాకులు చెప్పడం ద్వారా, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తూ, ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. దేప భాస్కర్ రెడ్డి జల్ పల్లిలో అభివృద్ధి జరగలేదని చెప్పడం ఈ రాజకీయ కుట్రలో భాగమే, ఇది ఆయన అవగాహన లేమికి నిదర్శనం.సబితా ఇంద్రా రెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీకి, మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆమె సహకారంతో అనేక ప్రాజెక్టులు పూర్తయ్యాయి, మరిన్ని పురోగతిలో ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో నిధులు, సహకారం అందించడంలో విఫలమవడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయనీ అది గుర్తించాలని తెలిపారు. వారి వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే ఈ అసత్య విమర్శలు చేయడం సరికాదన్నారు. మహేశ్వర నియోజకవర్గం, ముఖ్యంగా జల్ పల్లి మునిసిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ యొక్క అసత్య ప్రచారాన్ని, వారి హామీల వైఫల్యాలను గుర్తించి,జల్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ చేసిన 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను కొనియాడుతున్నారని తెలియచేసారు.

## పది తప్పిన విద్యార్థులకు ప్రత్యేక బోధన



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 16): 2025 విద్యా సంవత్సరలో పదవ తరగతి ఫెయిల్ అయినా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేదునూరులో తెలుగు, ఇంగ్లీష్,లెక్కలు, సైన్స్, సోషల్, ఉపాధ్యాయులు పాఠశాల సెలవు దినాలను లెక్క చేయకుండా, విద్యార్థుల విద్య అవకాశాలు నష్ట పోకూడదనే భావనతో జూన్ లో జరిగే, సప్లమెంటరీ పరీక్షల కోసం, 1,2 సబ్జెక్టులు తప్పిన వారికోసం ప్రత్యేక బోధన తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ అవకాశాన్ని, విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన సేవలని సద్వినియోగం కోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మకోరారు.తెలుగు ఉపాధ్యాయు లు, ఎం, డి బషీర్, సైన్స్ ఉపాధ్యాయులు విజయమోహనరెడ్డి, సురేష్, శాంతి కుమారి, కౌసల్య, శ్రీవాణి పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ పై సర్కార్ నిర్లక్ష్యం తగదు

### టీఎస్ ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 16) ఫీజు రీఎంబర్స్మెంట్ పై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్ చెప్పారు. శుక్రవారం ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రియంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లకు చేరి లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన చెప్పారు.అన్ని నిర్ణీత కాల పట్టిక ప్రకారం వాయిదాల్లే కుండా చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కోరారు. రియంబర్స్ మెంట్ బకాయిలతో సంక్షోభంతో ప్రైవేటు కాలేజీలు అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొందన్న తెలిపారు. ఫలితంగా వేల సంఖ్యలో కాలేజీల నిర్వాణ భారంగా మారి అప్పులతో మూతపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.కోర్సులు పూర్తిచేసిన పేద విద్యార్థులు సర్టిఫికెట్లు అందక ఉద్యోగాలకు దరఖాస్తు చేయలేక ఉన్నత విద్య అభ్యాసించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. కాలేజీ యజమాన్యాలకు విద్యార్థులకు మధ్య జరిగిన గొడవలు పోలీస్ స్టేషన్ ల వరకు వెళుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఓటీఎస్ కింద సెటిల్ చేసి ఇకనుంచి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చెల్లిస్తామని గతంలో జేఎన్టీయూలో, అసెంబ్లీలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. తక్షణం ఫీజు బకాయిలు చెల్లించి పేద మధ్యతరగతి విద్యార్థులను ఆదుకోవాలని లక్ష్మీ నివాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, రాష్ట్ర కోఆర్డినేటర్ సుదర్శన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ లు చిక్కి, సందీప్, ఆమనగల్లు మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లిలో బిసి సేన మహిళా అధ్యక్షురాలుగా శాంకరీ గారి నర్సమ్మ ఏకగ్రీవ ఎన్నిక

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:17): మండల పరిధిలోని ముష్టి పల్లి లో శుక్రవారం నాడు బి సి సేన మహిళా కమిటీ సభ్యుల ఎన్నిక జరిగిందని మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షాద్ నగర్ నియోజక వర్గ బి సి సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి టౌన్ అధ్యక్షురాలు కాటం వరలక్ష్మి గౌడ్ లు పాల్గొన్నారు. బాస వరలక్ష్మి మాట్లాడుతూ చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో రోజు రోజు కు ఓ ప్రబంజ నములా బి సి మహిళల లో ఎంతో చైతన్యము వచ్చిందని ఆమె తెలిపారు. ఈ గ్రామములో నూతన కమిటీ సభ్యులు గా ఉపాధ్యక్షురాలు కన్నా అరుణ, ప్రధానకార్యదర్శి గా పుస్పమ్మ. కార్యదర్శిగా లచ్చన్న గారి సత్యమ్మ, ఎస్. చెన్నమ్మ లను ఏక గ్రివంగా ఎన్నికున్నట్లు ప్యట జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ రోజు అందరికీ నియామక పత్రాలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కాట ము భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలలో బాగా చైతన్యము పెరగాలని , మహిళలూ అందరూ ధైర్యముతో ముందుకు అడుగు వేయాలని ఆమె కోరారు. మన బి సి లు అందరూ ఐకమత్యంతో కలసి రవా లని ఆమె కోరారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణించాల నే బి సి సేన ప్రధాన ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్న బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఎక్స్ ప్రెస్, డెమో ట్రైన్లను ఆపాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మే 16) శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ మరియు డెమో ట్రైన్ లను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ చేవెళ్ల ఎమ్మెల్యే రత్నం ఆధ్వర్యంలో శంకరపల్లి నాయకులు సికిం ద్రాబాద్ డిజిఎం అరుణ్ కుమార్ జైన్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్పల్లి పట్టణం నుండి ప్రజలు వారి ఉద్యోగం, వ్యాపారం మరియు చదువుల కొరకు పలు ప్రాంతాలకు ఎక్కువ మొత్తంలో ట్రైన్లలో ప్రయాణం చేస్తుంటారు. వారికి ఇబ్బందులు కలగకుండా శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో ప్రజల సౌకర్యార్థం నాలుగు ఎక్స్ప్రెస్ మరియు డెమో ట్రైన్లను ఆపే విధంగా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం వారి రిప్రజెంటివ్ లెటర్ ను సికింద్రాబాద్ రైల్వే జీఎంను కలిసి అందించమన్నారు. ఈ విషయంపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారని, రైళ్లను ఆపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్, శంకర్పల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దయాకర్, మండల పార్టీ అధ్యక్షులు లీలావతి బయన్న, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుకుంటుండగా ఎయిర్ స్వింగ్‌తో ప్రమాద శాతం...బాలుడు మృతి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 16): మొన్న సాయంకాలం ఎయిర్ స్వింగ్‌తో బాలుడు ప్రమాదవశాత్తునీకి గురై మరణించారు. మీర్ పేట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజ్ వెల్లడించిన వివరాలు.. గురువారం నాడు సాయంత్రం సమయంలో జిల్లెలుగూడ దాసరి నారాయణ కాలనీకి చెందిన న్యారీతి నిఖిల్( 5 ) సంవత్సరాలు తన బస్తీ పిల్లలతో కలిసి రోజు మాదిరిగానే తన ఇంటి దగ్గర ఉన్న మంత్రాల చెరువు కట్ట పై ఉన్న పార్కుకి ఆడుకొనుటకు వెళ్లాడని తెలిపారు. ఫిర్యాదు మేరకు సాయంత్రం దాదాపు 6.30 సమయంలో నిఖిల్ ఆడుకుంటూ మంత్రాల చెరువు కట్ట పై ఉన్న ఓపెన్ జిమ్ లోని ఎయిర్ స్వింగ్ తో నిఖిల్ ఆడుకుంటుండగా ఎయిర్ స్వింగ్ ప్రమాదశాత్తు ఇనుప కడ్డి నిఖిల్ మీద పడి గాయాలు అయినాయనీ వెంటనే చుట్టుపక్కల వారు దగ్గర లోని నిర్మల హాస్పిటల్ తీసుకెళ్లి అక్కడి నుండి ఒవైసీ హాస్పిటల్ తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షించి నిఖిల్ అప్పటికే మరణించినట్లు తెలిపినారు. మృతుడు తండ్రి న్యారీతి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీర్ పేట్ పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అవగాహనతో డెంగ్యూను దూరం చేద్దాం

## ◆డా. సీ. ఉమా గౌరీ

## ◆జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అల్వాల్ పీహెచ్సీలో అవగాహన కార్యక్రమం



దెంగ్యూ నివారణకు ఆశాలకు సూచనలు చేస్తున్న డా.ఉమా గౌరీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,16):** అవగాహనతోనే డెంగ్యూలాంటి ప్రమాదకర వ్యాధిని ముందుగానే అడ్డుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరీ పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏడీస్ ఈజిప్టై అనే దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాపించనుందని, ప్రజలు గడిచిన వర్షాల తరువాత నిల్వనీటి తొలగింపు, ఇంటి పరిసరాల శుభ్రత వంటి చర్యల ద్వారా దోమల వృద్ధిని నివారించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఫీల్డ్‌లో ఆశా కార్యకర్తల చురుకైన పాత్ర అవసరం ఎన్‌సివిబిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డా. వై. శ్రీదేవి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ వ్యాప్తి ప్రమాదం అధికంగా ఉండే నేపథ్యంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల లార్వా నిర్మూలన చర్యలు (ఏఎల్ఓ యాక్టివిటీస్) చేపట్టాలని తెలిపారు.

**లక్షణాలున్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలి**

అల్వాల్ పీహెచ్సీ వైద్యాధికారి డా. శ్వేత మాట్లాడుతూ, జ్వరం, తలనొప్పి, కళ్ళ వెనుక నొప్పి, దుళ్ళు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. కౌశిక్, మల్కాజిగిరి జిహెచ్ఎంసి సీనియర్ ఎంటమాలజీ అధికారి శ్రీ వెంకటేశ్వర్, డివిజన్ సబ్ యూనిట్ అధికారులు శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ కె. వినోద్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీ టి. గొంగడయ్య, శ్రీమతి అరుణ, శ్రీ జంగయ్య, కళాజాత బృందం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

# డెంగ్యూ ను అరికట్టడం మనందరి భాద్యత

## ◆ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా . వై .వెంకట రమణ

**వికారాబాద్ మేజర్ న్యూస్ ( మే 16 ) :** డెంగ్యూ ను అరికట్టడం మనందరి భాద్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా . వై .వెంకట రమణ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని కీటక జనిత వ్యాధుల జిల్లా నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర జెండా ఊపి డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ప్రభుత్వాసుపత్రి నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించారు . ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా . వై .వెంకట రమణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మే 16 న జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం జరుపుకుంటామని, ఈరోజు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ అవగాహనా ర్యాలీలు నిర్వహించడం జరిగిందని 2030 నాటికి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిర్మూలించడమే ద్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడం వలన మరియు గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పడడం వలన డెంగ్యూ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఐనప్పటికి డెంగ్యూ వ్యాదిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లిఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి .లిపనికి రాని పాత్రలు, పాత టైర్లు, నీటి తొట్టిలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బొండాలు, పగిలిన కప్పులు, కుండలు ఇంటి పరిసరాలలో ఉండకుండా చూడాఅన్నారు. లిఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్టిలపై మూతలు ఉంచాలన్నారు. లిప్రతి శుక్రవారం ఇంటిలో నిల్వవున్న నీటిని పారాబోసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమల ప్రభావం ఉన్న ప్రాంతాలలో ప్రజలు దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు కానీ, వాడాఅన్నారు. డెంగ్యూ వ్యాధిని వ్యాపింప చేసే దోమలు పగటి పూట కుట్టుతాయి. గత కొన్ని సంవత్సరాలు గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతర పర్యవేక్షణ మరియు ప్రజలలో అవగాహన కలిగించడం వలన గడిచిన కొన్ని సంవత్సరాలుగా మన వికారాబాద్ జిల్లా లో డెంగ్యూ కేసుల సంఖ్య గననీయంగా తగ్గిందని ఈ సంవత్సరం కేవలం 2 కేసులు మాత్రమే నమోదు ఐనవని తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా మలేరియా నియంత్రణ అధికారి డా. రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవడం సమాజం లో ప్రతి ఒక్కరి భాద్యత అని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా అందరు జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టగలమని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సృజన, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఎం ఎహ్ ఎం ప్రోగ్రాం అధికారి మహేష్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రకాష్ మరియు జి జి ఎచ్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

**యాలాల మేజర్ న్యూస్:(మే 11)**

### ◆మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



మండల కేంద్రంలోని యాలాల మాజీ సర్పంచ్,సిద్రాల సులోచన శ్రీనివాస్ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్,సారికల వివాహ వేడుకలు శుక్రవారం సదాశివపేట మద్దికుంట ఎక్స్ రోడ్డు కింగ్స్ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,కాంగ్రెస్ టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పూరషోత్తం రావు,యాలాల మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ తదితరులు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు.

## కుల్కచర్ల మండల నూతన ఎస్ఐగా రమేష్ బాధ్యతలు స్వీకరణ..

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 16)**



కుల్కచర్ల మండలం నూతన ఎస్ఐ రమేష్ శుక్రవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన అన్వేష్ రెడ్డినీ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా తాండూర్ టౌన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కుల్కచర్లకు బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణలో రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

## కుల్కచర్ల నూతన ఎస్ఐ రమేష్ డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ◆మండల వైద్యాధికారి కిరణ్ గౌడ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 16)**

డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మండల వైద్యాధికారి కిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల ముందు మురుగు నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పగటిపూట కుట్టే దోమవల్ల డెంగ్యూ వ్యాధి వసుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకొని డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాధురి, వెంకయ్య, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్ ఆశా కార్యకర్తలు సుజాత, గౌరీ, సునీత, స్వరూప, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు.....

- భారీగా భక్తుల రాక
- మొలకల పున్నమి నుండి ఏరువంక పున్నం వరకు జాతర ఉత్సవాలు
- ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి,డైరెక్టర్ లు





**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (మే 16):** తాండూరు మండలం, కొత్లాపూర్ గ్రామంలో అతి పురాతన ఆలయం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం. ప్రతి మంగళ, శుక్రవారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఏటా మే, జూన్( మొలకల పున్నం నుంచి ఏరువాక వరకు) నెల రోజుల పాటు జాతర వైభవంగా నిర్వహిస్తారు. కర్ణాటక రాష్ట్రం లోని బీదర్, కలబురిగి, సేడం, వాడీ, బెంగళూరు, చించోలి మహారాష్ట్రలోని షోలాపూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని మహ బూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ నుంచి భక్తులు వస్తుంటారు. ఆలయాన్ని సందర్శించడాని కి రైలు, బస్సు సౌకర్యం ఉంది. తాండూరు పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రైలు సౌకర్యం ఉంది. అదేవిధంగా తాండూరు నుంచి చించోలి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఉంది. కర్ణాటక, మహారాష్ట్ర, హైద రాబాద్ ప్రాంతాల నుంచి భక్తులు రైలు మార్గం ద్వారా తాండూరుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి చేరుకుం టా రు. తాండూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రతీ 20 నిమిషాలకు బస్సు అందుబాటులో ఉంటుంది. ఆలయాన్ని కర్నాటక మంత్రి అరవింద లింబవలి రూ. కోటి వ్యయంతో ఆలయాన్ని పునర్మిర్మాణం చేయించాడు. ఆల యం నాలుగు వైపుల పెద్ద ముఖ ద్వారాలను నిర్మించడంతో పాటు ప్రాంగాణాన్ని విశాలంగా చేయించారు. ఈ దేవాలయం రాజకీయ నాయకులకు సెంటిమెంట్‌గా నిలిచింది. ఏ రాజకీయ పార్టీ నాయ కుడైన ఎన్నికల సమయంలో ప్రచారం మొదలు పెట్టాలంటే అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అంతేగాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా అమ్మవారి దర్శనం కోసం వస్తుంటారు. నూతన దంపతులు అమ్మ వారినీ దర్శనం చేసుకోడం ఆనవా యితీ. అమ్మవారికి ముక్కుపుడక, నూతన వస్త్రా లతోపాటు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. మరి కొంత మంది యా టలు బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. అమ్మవారి దర్శనం చేసుకుంటే కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. జాతర సందర్భంగా ముడు పులు, హుండీ ఆదాయం భారీగా వస్తుంది. ఆ నెల రోజుల పాటు తాత్కాలిక షెడ్లు ఏర్పా టు చేస్తే బాగు టుందని భక్తులు అభిప్రాయపడు తున్నారు. పొలాల్లో వంటవార్పు చేసు కోవాల్సి వస్తోంది. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా ఆలయ పాలక మండలి, దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.





### భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తాం:

దేవాదాయ చైర్మన్ నవీన్ రెడ్డి.....



రేణుక ఎల్లమ్మ జాతరకు వస్తున్న భక్తులకు ఇలాంటి అసౌకర్యంకలగకుండా చర్యలు చేపడుతున్నామని వాహనాలపై వచ్చే భక్తులకు భారీ వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేకస్థలాన్ని కేటాయించామని భక్తులకు కావలసిన సౌకర్యం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. ఇలాంటి ఇబ్బందులకు కలగకుండా పోలీసు లా సహకారం తీసుకుంటామని తెలిపారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 16):**



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఇంటర్ పరీక్షల అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్ పరీక్షల జిల్లా సమన్వయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ.... అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహిస్తున్నందున దానికనుగుణంగా ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు 2 సెషన్ల లో నిర్వహిస్తున్నందున అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్ల ను జిల్లా విద్యాధికారి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధి లో 20 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్ లో 5217, ఒకేషనల్ లో 457 ద్వితీయ సంవత్సరం జనరల్ లో 2071, ఒకేషనల్ లో 314 విద్యార్థులు హాజరువుతున్నారని అన్నారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా మెడికల్ ఆఫీసర్ వెంకట రవణ, ఆర్ టీ సీ డిపో మేనేజర్ అరుణ, వివిధ శాఖల అధికారులు, జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్ ,జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ప్రిన్సిపాల్ సురేశ్వర, స్వామి ఎస్ . ఈ . ట్రాన్స్కో రవి ప్రసాద్, పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్



- రైతులకు భరోసా కల్పించడంలో కలెక్టర్లు చొరవ చూపాలి: మంత్రి ఉత్తమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,16):** యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 129.35 లక్షల




మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి ఉండగా, ప్రభుత్వం 70.13 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించింది. ఇప్పటివరకు 50 లక్షల టన్నులకుపైగా ధాన్యం కొనుగోలు పూర్తయిందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నామని, వ్యవస్థలో లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతుల విశ్వాసాన్ని గెలుచుకునేందుకు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలన్నారు. కాన్ఫరెన్స్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ గౌతం, ఇంఛార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ, సివిల్ సప్లై జీఎం సుగుణబాయి, వ్యవసాయ అధికారిణి చంద్రకళ, పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

⇨ దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలి
⇨ రుణాల మంజూరులో బ్యాంకుల జోక్యం లేకుండా చూడాలి
⇨ రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలి
⇨ జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

**తాండూరు మేజర్ న్యూస్(మే 16):** రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.రాజీవ్ యువ వికాసం పథకానికి 16 లక్షల 25,441 తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు నాలుగు కేటగిరీల్లో దరఖాస్తు చేసుకున్నారని,దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 6000 కోట్లను ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటించారని మార్చి 17 నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్రంలో నిరుద్యోగులు 50వేల రుణాల కొరకు క్యాటగిరి వన్ కింద 39,401 క్యాటగిరి 2లో ఒక్క లక్ష రుణాల కొరకు 93 వేల 23,క్యాటగిరి 3 కింద రెండు లక్షల రుణాల వరకు రెండు లక్షల 49 వేల 434 మంది నిరుద్యోగులు క్యాటగిరి 4 లో నాలుగు లక్షల రుణాల 12 లక్షల 41 వేల 696 మంది దరఖాస్తు దరఖాస్తుదారులు రుణాల కోసం అప్లై చేశారని వారందరికీ బ్యాంకులకు సంబంధం లేకుండా స్థానిక రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అప్లై చేసిన ప్రతి ఒక్క దరఖాస్తుదారునికి రుణాలు మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు రుణాలు మంజూరు చేయాలని కోరారు రుణాలు సెలక్షన్ ప్రాసెస్ లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు నిరుద్యోగ యువతకు రుణాల మంజూరులో గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలని కోరారు.



# రసాయనాన్ని తగ్గించి.. సేంద్రీయ ఎరువులను పెంచుదాం



## మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య

**కోటపల్లి మేజర్ న్యూస్ (మే 16):** స్వచ్ఛమైన వ్యవసాయం కోసం రసాయనాన్ని పూర్తిగా తగ్గించి సేంద్రీయ ఎరువులను పెంచి నేల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య అన్నారు. బుగ్గాపూర్ రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వేడుకలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకే నేడు తాండూరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఇక్కడికి రావడం జరిగిందని ప్రతి రైతు వ్యవసాయ విషయమై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వానకాలం సాగు సమయంలో వ్యవసాయ పరిశోధన సంస్థ తాండూరు నందు కంది విత్తనాలు అందుబాటులో ఉంటాయని శాస్త్రవేత్తలు తెలియజేశారు. రైతులు అడిగిన పలు సబ్సిడీ పరికరాలను వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందిస్తామని ఇచ్చారు. పంట విత్తనాలు కొనుగోలు సమయంలో రసీదు తప్పనిసరి తీసుకోవాలని తెలిపారు. విత్తనాలు ఎరువులు లేదా ఇతర ఏమైనా వ్యవసాయ సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలుపాలని సూచించారు. యూరియా వాడకాన్ని ఎలా తగ్గించాలి అని రైతులకు వివరించారు. పచ్చి రొట్టె పంటలు వేసి భూసారాన్ని పెంచాలన్నారు. భూసార ఆధారిత ఎరువులు యజమాని చేపట్టి సాగు ఖర్చు తగ్గించుకోవాలని రైతులకు వివరించారు. నీటి వృధా అని అరికట్టే వివిధ పద్ధతులను వివరించారు. పంట మార్పిడి అలాగే మిశ్రమ పంట ఉపయోగాలను రైతులకు అవగాహన కల్పించారు. జీవ సంబంధ సస్యరక్షణ లింగాకర్షణ బుట్టల వినియోగం మొదలైన అంశాలపై రైతులకు వివరించారు. పప్పు నూనె గింజ పంటలు పండించాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు వ్యవసాయంపై ఆసక్తి పెంచి శాస్త్రవేత్తల సూచనలు తీసుకొని మంచి పంటలు పండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి,శాస్త్రవేత్తలు యమునా రెడ్డి,సుజాత,వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్ కుమార్,నర్మదా,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




## జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

**కోటపల్లి మేజర్ న్యూస్ ( మే 16):** ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణయంతులైన ఉపాధ్యాయులచే నాణ్య మైన విద్యను అందించడం జరుగు తుందని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా విద్యాధికారి రేణుక దేవి హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన విద్య ఉపాధ్యాయులచే డిజిటల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు ఫ్రీ నోట్ బుక్స్ తో పాటు ఫ్రీ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నామన్నారు. బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఆమే కోరారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినీలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అంగన్వాడి ఉపాధ్యాయులు,ఐకెపి మహిళా సంఘాలు, తదితరులు ఉన్నారు.




# పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు

⇨ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ (కీసర)లో విజయోత్సవ సభ




**కీసర మేజర్ న్యూస్ (మే,16):**

పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ (కీసర బ్రాంచ్) విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో శ్రేష్ఠమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ శ్రీలత చన్నప్రగడ, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి, విద్యార్థుల తల్లిదండ్రుల చేతుల మీదుగా దీపప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ%-% "విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించగా, టీచర్లు అంకితభావంతో మార్గనిర్దేశనం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు.ఈ సందర్భంగా కెరియర్ కౌన్సిలింగ్, పోటీ పరీక్షల అవగాహన, నైపుణ్యాభివృద్ధిపై పాఠశాల చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

***ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు:***

బీ. ఈశ్వర్ సాయి, వైఎస్ఎల్ మేఘన 95% (మొదటి స్థానం), డీ. సాయి స్వరూప, సుయేష్ మల్హారి హబ్ 94% (రెండో స్థానం),
ఎస్. సువర్షిత, ఇషిక %-% 92% (మూడో స్థానం), విద్యార్థులకు తల్లిదండ్రులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే దశలలో విద్యార్థులు ఇంకా మెరుగైన స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తమయ్యింది.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతుల బలోపేతానికి కృషి

⇨ లబ్ధిదారుల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించిన కమిషనర్ వెంకట గోపాల్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే, 16):** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని జిహెచ్ఎంసి డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల పరిష్కారానికి చర్యలు వేగవంతమయ్యాయి. శుక్రవారం మున్సిపాలిటీ కమిషనర్ జి. వెంకట గోపాల్ మున్సిపల్ సిబ్బందితో కలసి కాలనీని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇప్పటివరకు 456 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారు. కాలనీలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య సదుపాయాల విషయమై నేరుగా లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి సమాచారం సేకరించాం," అని తెలిపారు. కాలనీలో ఏర్పడే ఏదైనా సమస్యను మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ పర్యటనలో డిప్యూటీ ఈఈ సునీత, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



కాలనీ లో పర్యటిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్